ఏఈవోల సూచనలు పాటించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 24: యాసంగి సాగులో జిల్లా రైతులు ఏఈవోల సూచనలు పాటించాలని తెలంగాణ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ లిమిటెడ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ సూచించారు. నగరంలోని వీఎల్ గార్డెన్స్‌లో యాసంగి సాగుపై ఆదివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, కొద్దిరోజులుగా జిల్లాలో తీవ్రమైన చలిగాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావం వరినారుపై పడుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 24: హుజూరాబాద్ మున్సిపల్‌లో పని చేస్తున్న బోరగాల పోచయ్య తల్లి ఆదివారం మృతిచెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని సీఐటీయూ నాయకులు పరామర్శించారు. ఇక్కడ సీఐటీయూ అధ్యక్షుడు ఎండీ అజ్జు, ప్రచార కార్యదర్శి కుమార్, సభ్యులు నర్సయ్య, సతీశ్, కుమార్, సాంబయ్య, శ్రీను, సంపత్, బాబు, ప్రశాంత్, ప్రేమ్ జయలక్ష్మి ఉన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

కొత్తపల్లి, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని మెహర్‌నగర్‌లో గల వింధ్యా వ్యాలీ ఉన్నత పాఠశాలలో ఆదివారం 'ఆటం-23' పేరిట వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు ప్రారంభించారు. అనంతరం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రిన్సిపాల్ ప్రశాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ ఆర్ పృథ్వీరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

శంకరపట్నం, డిసెంబర్ 24: మండలంలోని కేశవపట్నం హైస్కూల్‌లో ఆదివారం పూరెల్ల ఎల్లయ్య స్మారక క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారులకు తనుకు ప్రభాకర్, పిల్లి సమ్మయ్య, గొల్లిపెల్లి సంపత్, కల్లపల్లి కిరణ్, డాక్టర్ రాధాకృష్ణ, పంజాల నరేందర్ క్రీడా దుస్తులు అందజేశారు. టోర్నీలో సీనియర్ క్రీడాకారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, గాజుల శ్రీనివాస్, కొత్తపల్లి రవీందర్, రాచర్ల శ్రీనివాస్, ఎండీ మహబూబ్ అలీ, మొలంగూరి సదానందం కెప్టెన్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

'విజయవంతం చేయాలి'

తెలంగాణచౌక్, డిసెంబర్ 24: నగరానికి చేరుకున్న అయోధ్య శ్రీ రామ మందిరం అక్షితలతో సోమవారం శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు అయోధ్య శ్రీరామ మందిరం తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యుడు గోపు ఆంజనేయులు పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో ఆదివారం ఆయన విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. టవర్ సర్కిల్‌లోని శ్రీ రామాలయం నుంచి ఉదయం పది గంటలకు శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. గంజ్, గీతా భవన్ చౌరస్తా, కోర్టుచౌరస్తా, ప్రభుత్వ దవాఖాన మీదుగా శివాజీ నగర్‌లోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. శ్రీరామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కానుకల పంపిణీ

రాంనగర్, డిసెంబర్ 24: కొత్తపల్లిలోని చర్చిలో క్రిస్మస్‌ను పురస్కరించుకొని కందుల రాజయ్య స్మారకార్థం కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రైస్తవులకు కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్ రాములు ఇమ్మాన్యుయేల్, సెక్రటరీ నాయిని సత్యానందం, యూత్ సెక్రటరీ అత్రిపత్రి స్వాగత్, ట్రస్ట్ చైర్మన్ సాగర్ కందుల, వైస్ చైర్మన్ సందీప్ కందుల, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చొప్పదండి, డిసెంబర్ 24: మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండోరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుడు చీకట్ల లచ్చయ్య మాట్లాడుతూ, సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఘనంగా నగర సంకీర్తన

చొప్పదండి, డిసెంబర్ 24: పట్టణంలోని జ్ఞాన సరస్వతీ ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. ఆలయంలో జగన్నాథ విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. జ్ఞాన సరస్వతీ ఆలయం నుంచి అమ్మవారి శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా సాగింది. కాగా, శోభాయాత్రలో జ్ఞాన సరస్వతీ సేవాదళ్ సభ్యులు, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జ్ఞాన సరస్వతీ సేవాదళ్ సభ్యులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, సభ్యులు పాల్గొన్నారు.



వేడుకలకు ముస్తాబైన చర్చి

క్రిస్మస్ వేడుకలకు చర్చిల ముస్తాబు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 24 : జిల్లా వ్యాప్తంగా సోమవారం క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకొనేందుకు సర్వం సిద్ధం చేశారు. చర్చిలను, గృహాలను విద్యుత్ లైట్లతో అలంకరించారు. నగరంలో పోలీస్ కమిషనర్ నివాసం ఎదుట గల సీఎస్ఐ వెస్లీ కెథడ్రల్ చర్చి, క్రిస్టియన్ కాలనీలోని సీఎస్ఐ సెంటినరీ వెస్లీచర్చి, విజయ్ రఘునందన్ రోడ్డులో గల సెయింట్ మార్క్ చర్చి, జ్యోతినగర్‌లోని లూర్దు మాతా చర్చి, జగిత్యాల రోడ్డులోని బేతేలు చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. నగరంతో పాటు గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు.

పొరండ్ల వినయ్ కుటుంబసభ్యులతో ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

మల్లన్న పట్నాల్లో మాజీ ఎంపీ

చొప్పదండి, డిసెంబర్ 24: మండలంలోని కోనేరుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు పొరండ్ల వినయ్ ఇంట్లో ఆదివారం మల్లన్న పట్నాలు వేయగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరయ్యారు. వినోద్‌కుమార్‌కు ఒగ్గు పూజారులు పసుపు బొట్టు పెట్టి ఆశీర్వదించారు. అనంతరం కాట్నపల్లి గ్రామంలో కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేసుకోగా వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎంపీపీ రవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చుక్కారెడ్డి, నాయకులు వినయ్, సాంబయ్య, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

తిమ్మాపూర్ రూరల్, డిసెంబర్ 24: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ పేర్కొన్నారు. తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ ఎదుట రాజీవ్ రహదారిపై ఆదివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం సుభాష్‌నగర్ స్టేజీ వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రావుల రమేశ్ మాట్లాడుతూ, రసమయి బాలకిషన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సల్ల రవి, పాశం అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, బొజ్జ తిరుపతి, వడ్లూరి శంకర్, కొమురయ్య, శ్రీనివాస్ రెడ్డి, పారునంది జలపతి, నరేందర్ రెడ్డి, సంపత్, కృష్ణ, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప శోభాయాత్ర

జమ్మికుంట, డిసెంబర్ 24: పట్టణంలోని అయ్యప్ప ఆలయం నుంచి పురవీధుల గుండా ఆదివారం స్వామి వారి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య అయ్యప్ప స్వాములు పాటలు పాడుతూ నృత్యం చేశారు. అయ్యప్ప విగ్రహాన్ని అలంకరించిన వాహనంలో ఉంచి పురవీధుల గుండా ఊరేగించగా, మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. అశేష జనాల మధ్య అయ్యప్పస్వామి శోభాయాత్ర కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు జగదీశ్వర్, వెంకటేశ్, రాజేందర్, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, మామిడాల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

శంకరపట్నం, డిసెంబర్ 24: రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా మొలుగూరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా భూమయ్య, కోశాధికారిగా బీ పద్మ, ప్రచార కార్యదర్శిగా శోభ-హరీష్, ఉపాధ్యక్షులుగా పీ పరశురాములు, మహిపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా రమాదేవి-సుధాకర్, కే విజయ, బీ వేదరాజు, కార్యనిర్వాహక సభ్యులుగా జే రాజు, టీ అంజలి-మధుసూధన్‌రావు, డీ ప్రేమలత, ఎస్ శ్రీనివాస్, సలహాదారుగా మమతా-ప్రేమ్‌కుమార్ ఎన్నికయ్యారు. నూతన సభ్యులను ఎన్నికల నిర్వహణ పర్యవేక్షకులు జ్యోతి-రవీందర్ అభినందించారు.

నేటి నుంచి ఈజీఎస్ గ్రామసభలు

చిగురుమామిడి, డిసెంబర్ 24: మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన ఈజీఎస్ పనులను పరిశీలించేందుకు సోమవారం నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నర్సయ్య, ఇన్‌చార్జి ఏపీవో రాజయ్య తెలిపారు. గ్రామసభల అనంతరం ఈనెల 29న మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, డిసెంబర్ 24: క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో వచ్చే నెల 31వ తేదీ వరకు ఖాదీ వస్త్రాలు 40% ప్రత్యేక తగ్గింపు ధరకు విక్రయిస్తున్నట్లు సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి, నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

కలెక్టరేట్, డిసెంబర్ 24: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న పోటీలను ఆదివారం ఆయన నగరంలోని సంఘ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కం సంపత్ మాట్లాడుతూ, అంగవైకల్యంతో ఉన్నామనే బాధను వీడి అందరితో సమానంగా సమాజంలో పోటీ పడాలన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన దివ్యాంగులకు సర్టిఫికెట్లు, బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా కమిటీ ప్రతినిధులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి పీవీ పేరు పెట్టాలి

కలెక్టరేట్, డిసెంబర్ 24: కరీంనగర్ నుంచి హుజూరాబాద్ మీదుగా హన్మకొండ వరకు నిర్మిస్తున్న ఎన్‌హెచ్ 563 జాతీయ రహదారికి మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు పేరు పెట్టాలని తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు స్వామిదాస్ కోరారు. పీవీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నగరంలోని సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఫోరం సభ్యులు జనగామ రామారావు, పొలాడి వెంకటేశ్వరరావు, రామక కృష్ణమూర్తి, పాములపర్తి సంజీవరావు, దాసరి వెంకటయ్య, రఘురాములు పాల్గొన్నారు.

సోలార్ సిగ్నల్ బ్రింకర్స్ ఏర్పాటు

సైదాపూర్, డిసెంబర్ 24: దుద్దనపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కామినేని రాజేశ్వరరావు, ఆయన తల్లి కామినేని శోభారాణి సైదాపూర్, దుద్దెనపల్లి రోడ్డు మార్గంలో 2 ప్రమాద హెచ్చరిక బోర్డులు (సోలార్ సిగ్నల్), రోడ్డు మూలమలుపు వద్ద సోలార్ సిగ్నల్ బ్రింకర్స్ ఏర్పాటు చేయగా ఏసీపీ ఎల్ జీవన్‌రెడ్డి, ఎస్ఐ ఆరోగ్యం ప్రారంభించారు. అనంతరం రాజేశ్వరరావును శాలువాతో సత్కరించారు. రూరల్ సీఐ సంతోష్ కుమార్, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజేత

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 24: పట్టణంలోని మాధవ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు ఎర్ర నాగరాజు ఇటీవల మృతిచెందారు. కాగా, బీమా సొమ్ము రూ.33,430 ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. సంఘం అధ్యక్షుడు తొర్రి రవి, ఉపాధ్యక్షుడు కొలిపాక కార్తీక్, సభ్యులు పసుల స్వామి, అశోక్, ప్రవీణ్, రాజు, భరత్, గణకుడు ప్రతాప మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

'అమర కిరణం' పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 24: నగరంలోని ఫిలింభవన్‌లో ఆర్యాణి సకల కళా వేదిక, గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ (మంథని) ఆధ్వర్యంలో ఆదివారం దూడపాక శ్రీధర్ సంపాదకత్వంలో వెలువడిన అమరకిరణం పుస్తకాన్ని రచయిత, భవానీ సాహిత్యవేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో దీక్షితుల సుబ్రహ్మణ్యం, రవి, పొర్ల వేణుగోపాలరావు, పర్యావరణవేత్త పిట్టల రవిబాబు, రంగస్థల నటి బీఎస్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ట్రినిటి ఒలింపియాడ్ పరీక్షకు స్పందన

పరీక్షకు హాజరైన విద్యార్థులు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 24 : శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ట్రినిటి యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఒలింపియాడ్ లెవల్ 2 పరీక్షకు 3806 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈనెల 26న బహుమతులు ప్రదానం చేస్తామని విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

డాక్టర్ రాజ్‌కుమార్‌కు మాజీ మంత్రి అభినందన



డాక్టర్ బండారి రాజ్‌కుమార్‌కు అభినందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

విద్యానగర్, డిసెంబర్ 24 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన వైద్యుడు డాక్టర్ బండారి రాజ్‌కుమార్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించారు. కాగా, ఆదివారం ఆయన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను కలువగా అభినందించారు. అలాగే, రాజ్‌కుమార్‌కు జిల్లాలోని పలువురు వైద్యులు అభినందనలు తెలిపారు.

హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించారు. కాగా, సమావేశానికి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మహంతి హాజరయ్యారు.

-కార్పొరేషన్, డిసెంబర్ 24

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వేదికపై పూర్వ విద్యార్థులు

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 24: నగునూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఉపాధ్యాయులు చుక్కారెడ్డి, మధుకర్, భారతలక్ష్మి, మమత, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, మునీర్ అహ్మద్, ముకుందంను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో శిరీష, గౌతమి, రవళి, స్వరూప, నవ్య, శ్రీనివాస్, సంజీవ్, ఉదయభాస్కర్, శ్రీకాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు. అలాగే, గోపాల్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో గాజుల హరికృష్ణ, సుంకిశాల సంపత్‌రావు, ఊరడి శివారెడ్డి, కల్లెపల్లి అశోక్, వీణవంక రమేశ్, సంపత్, కుమార్, శ్రీకాంత్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో

వేదికపై పూర్వ విద్యార్థులు

చొప్పదండి(రామడుగు), డిసెంబర్ 24: మండలంలోని గోపాల్‌రావుపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 2012-13 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ మల్లేశం, ఉపాధ్యాయులు కర్ర రాజిరెడ్డి, దామోదర్, మూర్తి , శశికళ, శోభారాణి, కృష్ణ మాలతి, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

27న దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

కలెక్టరేట్, డిసెంబర్ 24: సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ, అలిమ్‌కో సహకారంతో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27న దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి ఎం సరస్వతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎంపిక చేసిన 731 మందికి వివిధ రకాల ఉపకరణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో కార్యక్రమం నిర్వహించనుండగా, ఎంపికైన దివ్యాంగులు ఉదయం 9 గంటలకు చేరుకుని పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆధార్‌కార్డు, సదరం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణపత్రం, తెల్ల రేషన్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో పాటు ఉపకరణాల ఎంపిక క్యాంపులో నమోదు చేసుకున్న రసీదు తీసుకొని రావాలని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

విద్యానగర్, డిసెంబర్ 24: జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో గల మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో మార్క్‌ఫెడ్ వాకర్స్ అసోసియేషన్, అపోలో రీచ్ దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్య శిబిరాన్ని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు, కార్యవర్గ సభ్యులు ప్రారంభించారు. శిబిరంలో 250 మందికి వివిధ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ రావు మాట్లాడుతూ, వైద్య శిబిరం ఏర్పాటు చేసిన అపోలో రీచ్ దవాఖాన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గిరిధర్, రాంరెడ్డి, సూరన్న, రఘునందన్ రాజు, ఉమాశంకర్, అపో లో రీచ్ దవాఖాన వైద్యురాలు శిరీష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

కొత్తపల్లి, డిసెంబర్ 24: తొర్రూర్‌లో జరిగే 67వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్-14 బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు కరీంనగర్‌లోని మానేరు విద్యా సంస్థల విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. విద్యార్థులు ఈశ్వర్, అక్షయ్, కార్తీక్, హర్షవర్ధన్‌ను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి, పీఈటీలు మహేందర్, జహదా, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న కడారి అనంతరెడ్డి

అర్హులకు రేషన్ కార్డులు వచ్చేలా చూడాలి

కలెక్టరేట్/హౌసింగ్‌బోర్డుకాలనీ, డిసెంబర్ 24: ప్రభుత్వం ఈ నెల 28వ తేదీ నుంచి రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించనున్న నేపథ్యంలో అర్హులందరికీ వచ్చేలా జిల్లాలోని పార్టీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు దృష్టి సారించాలని ఏఐఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సూచించారు. హైదరాబాద్‌లోని దారుస్సలాంలో ఆదివారం ఆయన కరీంనగర్ జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేసినందుకు అభినందించారు. ఎంపీ ఎన్నికల్లో ఇలాగే కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఎన్నికల్లో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. అనంతరం పార్టీ నేతలు చాంద్రాయన గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీతో నగర నాయకులు

శాలువాతో సన్మానించారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫొద్దీన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఫిలిం సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 24: కరీంనగర్ ఫిలిం సొసైటీ అంతస్తుపై 100 సీట్ల మినీ ఆడిటోరియం నిర్మించే దిశగా కృషి చేద్దామని కఫిసో అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర పిలుపునిచ్చారు. స్థానిక ఫిలిం భవన్‌లో ఆదివారం నిర్వహించిన కరీంనగర్ ఫిలిం సొసైటీ 47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం 2024 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పొన్నం రవిచంద్ర, కార్యదర్శిగా లక్ష్మీగౌతమ్, కోశాధికారిగా చెన్న అనిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా కోల రామచంద్రారెడ్డి, సయ్యద్ ముజాఫర్, సంయుక్త కార్యదర్శిగా కొమరవెల్లి వెంకటేశం, తొడుపునూరి దశరథం, కార్యవర్గ సభ్యులుగా మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, అన్నవరం దేవేందర్, ఆర్ వెంకటేశ్వరరావు, నార్ల చంద్రమౌళి, ఇనగర్తి రమేశ్, కే లక్ష్మణ్ కుమార్, అశోక్ రావు, మునిపల్లి ఫణితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా కఫిసో సలహాదారు వారాల మహేశ్, గంగాధర్, గంగారావు వ్యవహరించారు.

చూసిన వారే చోరీ చేశారు!

- బీరువాలో బట్టల కింద పెట్టిన తాళం తీసి దొంగతనం
- రూ. 3లక్షలు నగదు, సెల్‌ఫోన్ అపహరణ
- శంకరపట్నం మండలం కాచాపూర్‌లో ఘటన

శంకరపట్నం, డిసెంబర్ 24: భూమి విక్రయించిన వచ్చిన నగదులోని రూ. 3లక్షలు బీరువాలో పెట్టి బయటకు వెళ్లిన భార్యాభర్తలు తిరిగివచ్చేలోపే మాయంచేశారు. బీరువాలో బట్టల కింద పెట్టిన తాళం చెవి అక్కడే ఉన్నది. లోపలివైపున పెట్టిన డబ్బులు ముట్టుకోలేదు. బయటకు కనిపించేలా డబ్బులను మాత్రమే దొంగిలించడం చర్చనీయాంశమైంది. నగదు పెట్టినప్పుడు చూసిన వారే చోరీకి పాల్పడ్డారని పోలీసులు భావిస్తున్నారు. ఆదివారం మండలంలోని కాచాపూర్‌లో పట్టపగలే ఈ దొంగతనం జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. నల్లగొండజిల్లా, నాంపల్లి మండలం, తుమ్మలపల్లికి చెందిన వరిగొప్పుల రాములు కుటుంబం 25 ఏండ్ల క్రితం బతుకుదెరువు కోసం కాచాపూర్‌కు వలస వచ్చింది. భార్యాభర్తలు చుట్టుపక్కల గ్రామాల్లో బావులు తవ్వుతూ జీవించేవారు. ఈ క్రమంలో గ్రామంలో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఇటీవల కాలంలో అప్పులు